క్లుప్తంగా

ఇంటింటా ప్రచారం



ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

దొనకొండ: మండలంలోని పోలేపల్లి ఎస్సీ కాలనీలో జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. మేము సిద్ధం.. మాబూత్ సిద్ధమంటూ 28వ బూత్‌లో జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇర్మియా, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని నరవ రోడ్డు సీతారామ కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు గిద్దలూరు సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

సునాథ్ కుటుంబానికి విరాళం



చెక్కు అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

ముండ్లమూరు: మండలంలోని రాజగోపాలరెడ్డినగర్‌కు చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పని చేస్తూ మృతి చెందిన సునాథ్ కుటుంబ సభ్యులకు గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూ.1.50 లక్షల చెక్కు అందజేశారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో గురువారం సునాథ్ సంస్మరణ సభ నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొమ్మోజీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ నెల 14న ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరమన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా బాధ్యులు సుద్దపల్లి ప్రసాద్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కావూరి దేవరాజ్, గోగుల కోటేశ్వరరావు, నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ



ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడులో శివాలయం ప్రాంగణంలో హరిహరపుత్ర అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం అంగరంగా వైభవంగా జరిగింది. ఆలయం అర్చకులు ఎంవీ రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ, విగ్రహాల బిగింపు, కళాన్యాసం, నేత్రోన్మీలనం, ప్రాణ ప్రతిష్ఠ, దిష్టి కుంభం, పూర్ణాహుతి తదితర పూజలు చేశారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనం కల్పించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని కాయకర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు.

జగనన్న పాలనలో ఎస్సీలకు అగ్రతాంబూలం

- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన 40 కుటుంబాలు
- పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించిన తాటిపర్తి



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఆ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీలకు ప్రాధాన్యం ఇచ్చారని, తన క్యాబినెట్‌లో కీలక మంత్రి పదవులు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఇచ్చి బడుగు, బలహీన వర్గాలపై ఆయనకు ఉన్న ప్రేమ నిరూపించారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం పెద్దారవీడు మండల సీనియర్ టీడీపీ నాయకుడు చిలక ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఆ మండలం చట్లమిట్ల పంచాయతీలోని రాజంపల్లె గ్రామానికి చెందిన 40 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. ఈ సందర్భంగా తాటిపర్తి మాట్లాడుతూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇచ్చే విద్యా శాఖ, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే పట్టణ, పురపాలక శాఖ మంత్రి పదవులను యర్రగొండపాలెం ఎమ్మెల్యే డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ఇచ్చారని, ముఖ్యమంత్రి స్థాయి పదవి హోం శాఖ పీఠంపై ఎస్సీ మహిళను కూర్చోబెట్టారని, ఇటువంటి పదవులతో పాటు అనేక కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల పదవులు అధిష్ఠించే విధంగా సీఎం చర్యలు తీసుకున్నారని, అటువంటి నాయకుడిని తామందరం గౌరవించుకోవాలన్నారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర, 14 సంవత్సరాల ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన చంద్రబాబు ఏ నాడూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిని పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. టీడీపీలో నాయకుడు లేడని, నాయకత్వం లేదని, తమ పార్టీకి భవిష్యత్తు లేదన్న ఆలోచనతోనే పక్క పార్టీలను అరువు తెచ్చుకున్నారని, అటువంటి పార్టీ వెంట నడిస్తే తమ భవిష్యతు పాడయిపోతుందన్న ఉద్దేశంతో రాష్ట్రంలో అనేక మంది టీడీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటనడిచేందుకు ముందుకొస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఇచ్చేందుకు తామందరం కలిసికట్టుగా పనిచేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన చిలక ఇజ్రాయిల్‌తో పాటు కందుకూరి పెద్ద శేషయ్య, చిలక పెద్ద యేసు, కందుకూరి జ్యోతి, చిలక కోటేష్, పాశం కోటయ్య, చిలక కోటయ్య, వీరదాసు, ఎనిబెర ప్రసాద్, చల్లా రాయుడు, చల్లా వెంకటేశ్వర్లు, చల్లా బాబు, గుంజా అల్లూరయ్య, సంద్రపాటి జోష్, ఎనిబెర పెద్ద యేహేను, ఎనిబెర అచ్చయ్య, గుంజా కొటేష్, దార్ల దేవయ్య, దార్ల దేవదానం, ఎనిబెర శ్యాం, ముండ్ల బుజ్జి, బలుసుపాటి శేషయ్యతో పాటు మరో 20 కుటుంబాల వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. పెద్దారవీడు జెడ్పీటీసీ యేర్వ చలమారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాలిరెడ్డి కృష్ణారెడ్డి, గొడ్రాలికొండ తిరుమలనాథ స్వామి దేవస్థానం చైర్మన్ దుద్యాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి



చింతగుంట్లలో మాట్లాడుతున్న ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి

మార్కాపురం రూరల్: రానున్న 50 రోజులు అత్యంత కీలకమని, వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం చింతగుంట్ల గ్రామంలో పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సి అవసరం ఉందన్నారు. రుణమాఫీ పేరుతో రైతులు, డ్వాక్రా మహిళలను మోసం చేసిన చంద్రబాబును మళ్లీ నమ్మవద్దని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి సొంతింటి కలను నిజంచేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో మార్కాపురం ఎంపీపీ బండి లక్ష్మీదేవి, మాజీ ఎంపీపీ ఎల్.కొండయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు మందటి శివారెడ్డి, పత్తి వెంగన్న, పోలయ్య, పంబి వెంకటరెడ్డి, గౌస్ మొహిద్దీన్, తుమ్మా వెంకటరెడ్డి, రంగారెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి 'మేమంతా సిద్ధం'

- పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి



గోపాల్‌రెడ్డిని పరామర్శిస్తున్న అన్నా రాంబాబు

మార్కాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు తామంతా సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు డి.గోపాల్‌రెడ్డి తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంట్లో చికిత్స పొందుతున్న గోపాల్‌రెడ్డిని ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 5 శాతం దివ్యాంగులు ఉన్నారని, ప్రతి నియోజకవర్గంలో 5 నుంచి 7 వేల మంది దివ్యాంగులు జగనన్న సూచించిన అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. త్వరలోనే ప్రత్యక్ష కార్యాచరణకు శ్రీకారం చుడతామన్నారు. గోపాల్‌రెడ్డిని పరామర్శించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ రమణారెడ్డి, కార్యదర్శి ఎల్.శేఖర్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠ



శాంతి కల్యాణంలో భక్తులు



రూ.11 లక్షల విరాళం అందిస్తున్న కాసు వెంకటేశ్వరరెడ్డి

కొనకనమిట్ల: మండలంలోని బచ్చలకూరపాడు పంచాయతీ మెట్టువారిపల్లిలో నూతనంగా నిర్మించిన పట్టాభి రామచంద్రస్వామి ఆలయంలో ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య నూతన ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఆగమ పండితులు పోతులూరి శివరామాచార్యులు, శిష్య బృందం హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. సీతారాముల శాంతి కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కాసు వెంకటేశ్వరెడ్డి రూ.11 లక్షల విరాళం అందజేశారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి

కురిచేడు: ఇంటి పన్నులు నూరుశాతం వసూలు చేయాలని ఈఓఆర్డీ ఆర్‌వీఎస్ ప్రసాదరావు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండలంలోని పడమర వీరాయపాలెం, కురిచేడు1,2 సచివాలయాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో శుక్రవారం గుంటూరు పెదకాకాని శంకర కంటి వైద్యశాల ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చేయూత మిత్రమండలి సభ్యులు తెలిపారు. కంటి శుక్లాలకు ఉచితంగా ఆపరేషన్ చేస్తారని చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకు రావాలని కోరారు. క్యాంపు శస్త్రచికిత్సలకు ఎంపికైన వారిని శుక్రవారం సాయంత్రం బస్‌లో తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

35 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతున్న తాటిపర్తి

త్రిపురాంతకం: బీజేపీ నాయకుడు నీటం లాజర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ, టీడీపీ చెందిన 35 కుటుంబాల వారు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరంతా త్రిపురాంతకం అంబేడ్కర్ కాలనీకి చెందిన వారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం లభిస్తుందని తాటిపర్తి పేర్కొన్నారు. జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలి

ముండ్లమూరు: ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపడుతున్న పనుల వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని ఎంపీడీఓ శంకరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ పథకం సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలన్నారు. ఏపీడీ సుబ్బారావు, ఏపీఓ నాగరాజు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి హుండీ ఆదాయం రూ.5.05 లక్షలు

మార్కాపురం టౌన్: శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.5,05,253 వచ్చిందని ఈఓ శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. రెండు నెలల వ్యవధికి సంబంధించి హుండీ కానుకలను గురువారం లెక్కించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వరరాజు, ఆలయ సిబ్బంది కోటిరెడ్డి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదల జీవితాల్లో వెలుగు



గానుగపెంటలో మాట్లాడుతున్న అన్నా కృష్ణచైతన్య

తర్లుపాడు: పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య కోరారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం గానుగపెంటలో కార్యకర్తలతో మాట్లాడారు. మార్కాపురం నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు వైఎస్సార్ సీపీని గెలిపించాలన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో మార్కాపురం వద్ద మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. తర్లుపాడు మండలంలో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలయ్య, వైస్ ఎంపీపీ చెన్నకేశవులు, పోతలపాడు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు రామసుబ్బారెడ్డి, తిరుపాల్, శివన్నారాయణరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాటిపర్తి ఎన్నికల ప్రచారం



తాటిపర్తిపై పూలవర్షం కురిపిస్తున్న స్థానికులు

త్రిపురాంతకం: వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు మిరియంపల్లి, సోమేపల్లి గ్రామాల ప్రజలు గురువారం రాత్రి ఘన స్వాగతం పలికారు. త్రిపురాంతకం మండలం మిరియంపల్లి, సోమేపల్లి గ్రామాల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని తాటిపర్తి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు హారతులిచ్చి తమ మద్దతు వైఎస్సార్ సీపీకేనని పేర్కొన్నారు. ప్రజలకు నమస్కరిస్తూ గ్రామాల్లో పర్యటించి జగనన్నకు అందరూ మద్దతు పలికి తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని తాటిపర్తి కోరారు. ప్రజలు వైఎస్సార్ సీపీకి జేజేలు పలికారు. ఆయన వెంట ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్. నాగమణి పోలిరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, యూత్ కన్వీనర్ ఆళ్ల కృష్ణారెడ్డి, మహిళా కన్వీనర్ సరళ, పార్టీ నాయకులు బాలకోటిరెడ్డి, సుబ్బారావు, కోట సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, సుబ్రహ్మణ్యం, బాలునాయక్, బాలు, ఏడుకొండలు ఉన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు

కంభం: సామాజిక మాధ్యమాల్లో నిరాధార, అసత్య సమాచారాలు ప్రసారాలు చేసిన వారిపై ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక సీఐ జె.రామకోటయ్య హెచ్చరించారు. సీఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను, ట్రోలింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తామని చెప్పారు. వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్, ఇతర గ్రూపుల్లో తప్పుడు సమాచారం చేస్తే గ్రూపు అడ్మిన్‌దే పూర్తి బాధ్యతని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, కుల, మత, వర్గ, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా తప్పుడు సమాచారం, ప్రజలను తప్పుదారి పట్టించే సమాచారం ఇతరులకు ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయకూడదని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసభ్యకర, అభ్యంతరకర పోస్టులకు సంబంధించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు లేదా ప్రకాశం జిల్లా పోలీస్ వాట్సప్ 9121102266 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ భరోసా ఇచ్చారు.

మద్యం పట్టివేత

దొనకొండ: స్థానిక ఎన్‌టీఆర్ సెంటర్ వద్ద చందలూరు గ్రామానికి చెందిన మేకన బోయిన కొండయ్య తీసుకెళ్తున్న 10 మద్యం సీసాలను పోలీసులు గురువారం పట్టుకున్నారు. కొండయ్యపై కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

బేస్తవారిపేట: పట్టణంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై నరసింహారావు గురువారం తెలిపారు. గృహంలో మద్యం నిల్వ ఉంచుకుని అమ్ముతున్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. 49 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అసాంఘిక శక్తుల వివరాలు అందజేయాలని ఎస్సై కోరారు.

అల్లర్లు సృష్టిస్తే చర్యలు

మార్కాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం పెద్దయాచవరం, మొద్దులపల్లిల్లో ప్రజలకు ఎన్నికల నియమావళి, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో నచ్చిన పార్టీకి ఓటువేసుకోవాలని, అలా కాకుండా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆయన వెంట మార్కాపురం రూరల్ ఎస్సై వెంకటేశ్వర్‌నాయక్ ఉన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయండి

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు
- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారికి ఆహ్వానం



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: మే 13న నిర్వహించనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు. తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన పలువురు ముస్లింలు టీడీపీని వీడి ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తామని ముస్లింలు పేర్కొన్నారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని, పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరముందన్నారు. పార్టీలో చేరిన వారిలో సయ్యద్ ఖాశీంవలి, ఖాజావలి, హుస్సేన్‌ఖాన్, చిన్నఖాశీంవలి, పెద్ద ఖాశీంవలి, మహబూబ్‌బాషా తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి 'అన్నా'



గనివానిపాడులో అన్నాకు స్వాగతం పలుకుతున్న మహిళలు

కొనకనమిట్ల: గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మళ్లీ ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. గురువారం గనివానిపాడులోని బ్రహ్మంగారిగుడిలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాగుమడుగు, రేగడపల్లి, బోడపాడు, అంబాపురం, చింతగుంట, బురదపాలెం గ్రామాలలో ప్రజలను కలిసి జగనన్న పాలనలో జరిగిన మంచిని వివరించారు. ఓటర్లకు అభివాదం చేస్తూ.. సంక్షేమ ఫలాలు అందాలంటే జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ తరఫున మార్కాపురం అభ్యర్థిగా తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల సమన్వయకర్త ఉడుముల గురవారెడ్డి, చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ సంయుక్త కార్యదర్శి మందలపు శ్రీనివాసులరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి మంచికల కోటేశ్వరరావు, జిల్లా నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, శిగినం కొండయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పావులూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు, కమలాకర్, యు.ప్రసాద్, ఎంపీటీసీ చెన్నెబోయిన కృష్ణవేణి కోటయ్య, నాయకులు బి.బాలయ్య, కట్టా రమేష్, ఎంఆర్ఫ్ వెంకటేశ్వరరెడ్డి, పకీర్‌రెడ్డి, పాతకోట శ్రీనివాసులరెడ్డి, ఎస్ రామయ్య, కనపర్తి గురవయ్య, ఆర్యవైశ్య నాయకుడు కంకణాల రమేష్ పాల్గొన్నారు.